





ప్రతి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

గురువారం 05 ఫిబ్రవరి 2026 - పేజీలు 10

## వైసిపి నేతలపై దాడులు చేస్తే

# చూస్తూ ఊరుకోం..!



మీడియాతో మాట్లాడుతున్న మాజీ సీఎం జగన్

- అంబటి రాంబాబు, విడదల రజిని, భూమన, బొల్లా బ్రహ్మనాయుడు చేసిన తప్పేంటి..?
- జోగి రమేష్‌పై ఇంతలా దాడి చేస్తారా..?
- చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- చంద్రబాబు దుర్మార్గ రాజకీయాలు చేస్తున్నాడు
- శ్రీ వెంకటేశ్వరస్వామిని కూటమి నేతలు క్షమాపణ కోరాలి
- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాల కోసం వెంకటేశ్వరస్వామిని వాడుకుంటున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, స్వామి భక్తులతో పాటు

03 పేజీలో



మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ సీఎం జగన్

## జగన్ వెంట జనం..


# గుంటూరులో జనసంద్రం



జననేతపై అభిమానుల పూల వర్షం..

గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వంపై ప్రజాగ్రహం వెల్లువెత్తింది. బుధవారం గుంటూరులో పోలీసుల ఆంక్షలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రోడ్లపైకి భారీ సంఖ్యలో చేరి వైఎస్ జగన్ వెంట కదులుతూ చంద్రబాబు సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకతను కనబరుస్తున్నారు. వైఎస్ జగన్ గుంటూరు

3 లో



# నెరవేరిన కళ్ళం కల

- వైసీపీలో చేజారి కూటమిలో దక్కిన ఎంపీపీ కొలువు
- ముప్పాళ్ళ ఎంపీపీగా కళ్ళం వీర భాస్కర్ రెడ్డి ఎన్నిక
- అభినందన తెలియజేసిన ఎమ్మెల్యే కన్నా

3 లో

## ఎస్డీజీ సూచికల లక్ష్యాలు

# నూరు శాతం అధిగమించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వర్ణాంధ్ర సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు నిర్దేశించిన సూచికలు నూరుశాతం అధిగమించేలా అన్ని శాఖలు పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్

3 లో



## పీకలవాగుని సమగ్రంగా సర్వే చేసి..

# నివేదిక ఇవ్వండి

- సిటి ప్లానర్‌ని ఆదేశించిన నగర కమిషనర్
- పీకల వాగు ఆక్రమణలపై దృష్టి సారించండి ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో మురుగుపారుదలకు కీలకమైన పీకలవాగుని సమగ్రంగా సర్వే చేసి, నివేదిక ఇవ్వాలని సిటి ప్లానర్ ని, పూడికతీతకు ప్రతిపాదనలు అందించాలని ఎస్ఈని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవితో కలిసి బ్రాడీపేట, కంకరగుంట ఆర్యూబీ, కోబాల్ట్ పేట, దేవాపురం ప్రాంతాల్లో పీకలవాగుని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పీకలవాగు అత్యంత ప్రధానమైన డ్రైన్ అని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఆక్రమణల వలన వర్షాకాలం పొంగి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి



వివరాలు 3 లో

# మహిళా సాధికారతే కూటమి లక్ష్యం

**– చాయ్ రాస్తా సెంటర్ ప్రారంభోత్సవం**
**– రూ.7. 11 కోట్ల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఆడబిడ్డలను,అక్కా చెల్లమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకువచ్చి, సొంతంగా వ్యాపారాలను చేసుకుని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని తాలూకా సెంటర్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాయ్ రాస్తా ( టీ పాయింట్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభ్యుదయమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.మహిళా సాధికారత కోసం పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. 28 స్వయం సహాయక సంఘాలకు రూ. 4,80, 0,000ల చెక్కును, మొదటి, రెండవ, మూడవ విడత వీధి విక్రయదారులకు పీఎంస్వానిధి పథకం కింద రూ. 37,75,000లు, 100మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు ముద్ర యోజన, స్వయం సిద్ద కింద రూ. రెండు కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. తల్లికి వందనం,దీపం-2, స్త్రీ శక్తి పథకాల ద్వారా మహిళా సాధికారతకు కూటమి కృషి చేస్తోందన్నారు. దీపం, తల్లికి వందనం పథకాలను వివరించారు.సొంతగా వ్యాపారాలు, స్వయం ఉపాధికి వెసులుబాటు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో నరసరావుపేట పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, కోమటినేని శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, చౌట శ్రీనివాసరావు, సయ్యద్ మాబు, తోట అంబిక తదితరులున్నారు.

## సాగునీటి సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయండి: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** నీటి సంరక్షణ– భద్రత– భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర అంశంపై ఫిబ్రవరి 5వ తేదీన సాగునీటి సంఘాల అధ్యక్షులతో సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించే సమావేశానికి వినుకొండ నియోజకవర్గం లోని సాగునీటి సంఘాల అధ్యక్షులు అందరూ తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు బుధవారం కోరారు. నీటి యాజమాన్య పద్ధతులపై దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. గత వైసిపి పాలనలో జరిగిన తప్పిదాలను సరి చేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లో పెడుతున్నారని అన్నారు. సమావేశానికి నేటి సంఘాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు.




## నేటి నుండి 18 వ పునరుద్ధాన పండుగలు

**– హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నాలుగు రోజులు నిర్వహణ**

**తెనాలి, మేజర్ న్యూస్ :** హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ అద్వర్యంలో పునరుద్ధాన పండుగలు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ సాల్మన్ అన్న తెలిపారు. ఈ నెల 5,6,7,8 తేదీల్లో ప్రభుత్వ వైద్యశాల రోడ్డు స్టేడియం దగ్గరనున్న హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ ఆవరణలో 18 వ పునరుద్ధాన పండుగలు నిర్వహిస్తున్నట్లు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు తెలిపారు. స్థానిక చెంచుపేట కొత్త ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు (న్యూ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ ) హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖ దైవసేవకులు దేవదాసు, దైవసేవకులు ఎదురుమొండి మోజెస్, అక్షయ్, రాజారావు, సాల్మన్ అన్న అమూల్యమైన దైవ వర్తమానాలు అందిస్తారని చెప్పారు. 18వ పునరుత్థాన పండుగలలో పట్టణ ప్రజలు, నాయకులు, ఉద్యోగుల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాలుగు రోజులపాటు నిర్వహించనున్న కార్యక్రమాల్లో దైవ సేవకులు వాక్యోపదేశం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని చెప్పారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు, విశ్వాసులు, దైవసేవకులు ఈ కూడికల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ప్రత్యేక వసతి ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. సమావేశంలో దైవసేవకులు కారుమూరి జకరయ్య, ఎన్ చిట్టిబాబు, ఎం సంసోను, టి దేవయ్య, డి సురేష్ తదితరులు పాల్గున్నారు.



## ఘనంగా శ్రీసంత్ గురు రవిదాసు జయంతి

**గుంటూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గం 15 మండలం అధ్యక్షులు మల్లాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ గురు రవిదాసు వారోత్సవాల్లో భాగంగా కో కన్వీనర్లు గట్టుపల్లి అబ్రహం యోసేబు ఆధ్వర్యంలో శ్రీ సంత్ గురు రవిదాసు 649 వ జయంతి సందర్భము 15వ మండలం 13 వార్డు మెయిన్ రోడ్డు గోల్డ్ షాపులు వద్ద శ్రీ సంత్ గురు రవిదాసు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అక్కడే ఉన్నటువంటి చర్మ కార్మికుడు కోటేశ్వరరావుకి శాలువా కప్పి పూలమాలతో సత్కరించి వారికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ధారా అంబేద్కర్ బిజెపి సీనియర్ నాయకులు నేరెళ్ల మాధవరావు, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు సాదు రామకృష్ణ గుంటూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కత్తి మేరీ సరోజిని, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు తురక రామారావు మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాంబశివరావు, యువ మోర్చా అధ్యక్షులు యశ్వంత్ , జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కారం శెట్టి రమేష్ , రెండో మండల అధ్యక్షులు నరేష్, 15 మండల ఉపాధ్యక్షులు కార్యదర్శులు కొల్లిపర వెంకటేశ్వరరావు కె.కృష్ణ వేముల సాయి, త్రినాథ్, వేమూరి ప్రసాద్, చెంచయ్య, ఎం ఆర్ పీఎస్ నగర అధ్యక్షులు దావులూరి కుమార్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

## కన్నుల పండువగా తిరుపతమ్మ కల్యాణం

**–పులకించిన భక్తజనం**

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని మాదినపాడు లో వేంచేసిన శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి కల్యాణం బుధవారం రోజున కనుల పండువగా జరిగింది. వేలాదిమంది భక్తుల సమక్షంలో వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయం నుంచి గోపయ్య, తిరుపతమ్మ అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భారీ ఊరేగింపుతో కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉత్సవమూర్తులను వేదికపై ఉంచి కల్యాణోత్సవాన్ని ప్రారంభించారు.

దంపతులు,పీటల మీద కూర్చొని కల్యాణ క్రతువులో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పౌరోహితులు జానపాటి సీతారామశర్మ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవాన్ని జరిపించారు గోపయ్య, తిరుపతమ్మ అమ్మవార్లకు జీలకర్ర బెల్లం పెట్టి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు అమ్మవారి కల్యాణాన్ని తిల కించి పరవశించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమమును గ్రామ భక్తులు సహకారం తో నిర్వహించిన్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రామకోటేశ్వరరావు, మల్లేశ్వరి తెలిపారు



భక్తులకు మంగళ సూత్రాలు చూపుతున్న పౌరోహితులు శర్మ

# జిడిసిసి బ్యాంక్ నిధుల దుర్వినియోగం కేసులో వ్యక్తి అరెస్ట్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లో నిధులు దుర్వినియోగం చేసిన కేసులో బ్యాంక్ పాలకవర్గ సభ్యులు పీట వెంకటేశ్వరరావును మంగళవారం నేర విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, సిసిఎస్ డీఎస్పీ బి.వి. మధుసూదనరావు అరెస్ట్ చేశారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన నిధుల దుర్వినియోగం కేసులో ఇతను 8వ నిందితుడు. బ్యాంక్ నందు అప్పట్లో మేనేజర్గా పనిచేసిన దేవరకొండ అరుణ కుమారి, అప్పటి సీఈవో తొర్లికొండ కృష్ణవేణి, అప్పటి బ్యాంక్ చైర్పర్సన్ రాతంశెట్టి. సీతారామాంజనేయులు ఏ లాల్పురం రాము మరియు అప్పటి కమిటీ సభ్యులు యర్రంశెట్టి ఈశ్వర్ ప్రసాద్, నల్లపాటి రామయ్య, కోటా హరిబాబు, వట్టికొండ కోటేశ్వరమ్మ, దూమావత్ గోవింద నాయక్, వేలిసెల ఏడుకొండలు, కూనిసెట్టి శివ నవీన్, పీటా వెంకటేశ్వరావు తదితరులు కలిసి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. వీరు బ్యాంక్ నియమ నిబంధనలు మరియు కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకింగ్ నియమాలను ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాల వల్ల బ్యాంకుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లినట్లు నిర్ధారణ అయింది. ఈ అవకతవకలపై గుంటూరు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు డివిజినల్ కో-ఆపరేటివ్ సొసైటీ, తెనాలి వారు విచారణ చేపట్టి, అనంతరం డివిజినల్ కో-ఆపరేటివ్ అధికారి కె. శీనా రెడ్డి ఫిర్యాదు చేయగా, నల్లపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది. వెంకటేశ్వర్లను కోర్టులో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి 14 రోజుల న్యాయస్థాన కస్టడీకి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని సిసిఎస్ డీఎస్పీ బి.వి. మధుసూదనరావు పేర్కొన్నారు.



## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బుధవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర డైరీని ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్ మీరా, కే రాంబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లగూర భక్తవత్సలరావు ,నగర అధ్యక్షులు కే వెంకయ్య, నగరు ఉపాధ్యక్షులు ఆళ్ళ వీరభద్రరావు (భద్రం), జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ డి ఎం డి షరీఫ్, పత్తిపాడు నియోజవర్గ అధ్యక్షుడు జోగి ఆనంద్, నియోజవర్గ సభ్యులు ఎం సుబ్బారావు, ఎం నాగేశ్వరావు, సామ్నా జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ వెంట జనం.. గుంటూరులో జనసంద్రం






మొదటి పేజీ తరువాయి

పర్యటనలో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకంగా స్పష్టంగా కనిపించింది. టీడీపీ కార్యకర్తల చేతిలో దాడికి గురైన మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించాలని చూస్తే కూటమి కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా పోలీస్ వ్యవస్థను రంగంలోకి దించిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పర్యటనను విఫలం చేసే ప్రయత్నాలకు దిగిందని వైసీపీ నేతలు ఆరోపించారు. అర్ధరాత్రి వేళ వైఎస్సార్సీపీ నేతలకు నోటీసులిచ్చి మరీ బెదిరింపులకుదిగింది. గుంటూరుకు వెళ్లే రోడ్లన్నింటినీ పోలీసు చెకోపోస్టులతో నింపేయించింది. వైఎస్సార్సీపీ నేతలు, శ్రేణులు, అభిమానులను సైతం అడ్డుకునేందుకు శతవిధాల ప్రయత్నించిందనే విమర్శలనూ మూట కట్టుకుంది. జగన్ పర్యటనను అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తే..పోలీసుల ఆంక్షల వలయాల్ని ఛేధించుకుని స్వచ్ఛందంగా భారీగా, వేల సంఖ్యలో రోడ్లపైకి చేరుకున్నారు. ఆ జననేతకు జనమే సాదర స్వాగతం పలికారు. గుంటూరు పర్యటనలో అరుదైన దృశ్యాలు కనిపించాయి. జనం స్వచ్ఛందంగా ముందుండి వైఎస్ జగన్ కాన్వాయ్ను ముందుకు నడిపించారు. జగన్ రాక నేపథ్యంలో గుంటూరు వెళ్లే రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ఈ పరిణామాలను చూస్తున్న రాజకీయ విశ్లేషకులు. ఇది కూటమి ప్రభుత్వంపై పెల్లుబికిన ప్రజాగ్రహమేనని, జగన్ వెంటే తాము ఉన్నామంటూ ఇచ్చిన సంకేతాలు వెలువడ్డాయి.

## అంబటి ఇంటికి వైఎస్ జగన్ భారీ ర్యాలీ

వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ గుంటూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ పరామర్శించారు. అంబటి ఇంటికి వైఎస్ జగన్ భారీ ర్యాలీ గా భారీ జనంతో తరలివచ్చారు. జగన్ కాన్వాయ్ వెంట వైసీపీ వారంతా ముందుకు సాగుతున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు వైఎస్ జగన్ కు ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఆయన కారుపై పూలు చల్లుతూ తమ అభిమానం చాటుకున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు తరలి రావడంతో వైఎస్ జగన్ క్వానాయ్ నెమ్మదిగా ముందుకు కదిలింది. గుంటూరుకు వెళ్లే రోడ్డు జనసంద్రమైంది. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ కు వ్యతిరేకిస్తూ జనం రోడ్లపైకి వచ్చారు. వైఎస్ జగన్ పరామర్శ యాత్రకు వెళుతుంటే కూటమి సర్కార్ కుట్రలకు తెరలేపింది. అభిమానులను, కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ అవన్నీ విఫలమయ్యాయి.

# వైసిపి నేతలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం..!

మొదటి పేజీ తరువాయి

స్వామి కూడా కాపాడబోరని, రాష్ట్ర ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారని మహేష్ బాబు కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సూటిగా ఘాటైన విమర్శలు చేశారు తిరుపతి లడ్డు ప్రసాదంలో గతంలో జరిగిన కల్తీ వ్యవహారంపై గుంటూరులో ఏర్పాటు చేసిన దక్షిణ తొలగింపు విషయంలో మాజీ మంత్రి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసి ఇల్లు తగలబెట్టడంతోపాటు ఆస్తి నష్టం చేయడం, కార్లు తగలబెట్టిన ఘటనపై స్పందించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులు పరామర్శించేందుకు బుధవారం గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషపూరిత విత్తనాలు నాటడం ఆపండి. రేపు మా కార్యకర్తలు స్పందిస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చండి వచ్చేది మా ప్రభుత్వమే.దాడులు చేస్తే చూస్తు ఊరుకోం అన్నిటిపై ఎంక్వయిరీ వేస్తాం.చంద్రబాబు దుర్మార్గ రాజకీయాలు చేస్తున్నాడు సిగ్గులేకుండా సూపర్ సిక్స్ అంటూ ప్రజల్ని మోసం చేశాడు..! ఎమ్మెల్యేలు దగ్గరుండే బెల్టు షాపులు నడిపిస్తున్నారు. చంద్రబాబు అండ్ కో జేబుల్లోకి నల్లధనం, అక్రమ సంపాదన వెళ్తున్నాయి. చంద్రబాబు, పవన్కు, లోకేష్ కు పశ్చాత్తాపం రావాలని వైసీపీ నాయకులు గుడికెళ్తే పోలీసుల సమక్షంలోనే దాడి చేస్తారా..? ఇది జంగిల్ రాజ్యం కాదా..?అని ప్రశ్నించారు. చంద్రబాబుని తిడితే అరెస్ట్ చేసినప్పుడు హత్యాయత్నం కు పాల్పడిన ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్తపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలోనే అంబటిపై దాడికి పాల్పడ్డారని, తమవద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు.ఇది హత్యాయత్నం కాదా..? పోలీసులు బాధ్యత తీసుకుంటే ఈ విధంగా జరిగిఉండేది కాదు కదా అని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లు చేసిన తప్పులకు చెంపలేసుకొని శ్రీ వెంకటేశ్వరస్వామిని క్షమాపణ కోరాలని హితవు పలికారు.సూపర్ సిక్స్ అంటూ ఎన్నికల్లో మోసం చేసినందుకు ఫ్లెక్సీలు వేస్తే ఊరుకుంటారా అని అడిగారు.అంబటి సంస్కారమున్న వ్యక్తి. సా.5గంటల నుంచి ఒంటి గంట వరకు స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, ఆమె భర్త రౌడీమూకలతో ఇంటిపై, ఆఫీసుపై దాడికి పాల్పడ్డారని ఆధారాలు చూపెట్టారు. విషపూరిత విత్తనాలు నాటడం ఆపండి రేపు మా కార్యకర్తలు స్పందిస్తే ఏమవుతుందో ఆలోచించుకోవాలని హితబోధ చేశారు. చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చండి వచ్చేది మా ప్రభుత్వమే, దాడులు చేస్తే చూస్తు ఊరుకోం అన్నిటిపై ఎంక్వయిరీ వేస్తాం దోషులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

### కాపు కులంలో అంబటి రాంబాబు టైగర్...

నల్లపాడు సిఐ వంశీ, పట్టాభిపురం సిఐ వెంకటేశ్వర్లు అంబటి రాంబాబును దారుణంగా కొట్టారు. మూడేళ్లలో వడ్డీతో సహా చెల్లిస్తాం. చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చండి వచ్చేది మా ప్రభుత్వమే. దాడులు చేస్తే చూస్తు ఊరుకోం.. మా ప్రభుత్వం వచ్చాక అన్నిటిపై ఎంక్వయిరీ వేస్తాం. పాప పొలంలో అంబటి రాంబాబు టైగర్ లాంటి వ్యక్తి. ఇలాంటి వ్యక్తి మా పార్టీలో ఉండటం మాకు కారణమే. అటువంటి వ్యక్తి జోలికి వెళ్ళిన వారందరిని తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెబుతాం. అని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హెచ్చరించారు.

# నెరవేరిన కళ్యం కల



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రాజకీయాలలో అదృష్టంతో పాటు కాస్త ఓపిగ్గా ఎదురు చూస్తే సమస్తము సాధ్యమే. గత వైఎస్ఆర్సిపి హయాంలో ఆ పార్టీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ రేసులో ఉన్నా అంబటి హయాంలో చేజారిపోయిన పదవి.. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ మారడంతో శాసనసభ్యులు కన్నా చొరవ తో ఎంపీపీ అయ్యే అదృష్టం దక్కింది. మండల పరిషత్ అధ్యక్ష పీఠం అదిరోహించాలన్న కల నెరవేర్చుకున్న ఎంపీటీసీ కళ్యం వీర భాస్కర్ రెడ్డి. వైయస్సార్సీపీ ఎంపీపీ ఎం పద్మ పై ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం నెగిన విషయం పాఠకులకు విధితమే. దీంతో ఖాళీ అయిన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీపీ ఎన్నిక కోసం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. పల్నాడు పశుసంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి బి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏడుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. ఎంపీపీ అభ్యర్థికి రుద్రవరం ఎంపీటీసీ కళ్యం వీర భాస్కర రెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయనను ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎంపీటీసీలందరూ తమ అభిప్రాయాన్ని చేతులెత్తి కూడా తెలియజేశారు.

## ఎంపీపీకి అభినందనలు తెలిపిన శాసనసభ్యులు కన్నా

మండల పరిషత్ అధ్యక్షునిగా ఎన్నికైన కళ్యం వీర భాస్కర్ రెడ్డిని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. శాసనసభ్యుల వారి చేతుల మీదుగా అధికారులు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ అధికారంలో ఎంతకాలం ఉంటున్నాం అనేది ముఖ్యం కాదని ప్రజలకు మేలు జరిగేలా పనులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నిక సజావుగా జరిగేందుకు సహకరించిన శాసనసభ్యులు వారికి ఎంపీటీసీలకు అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రత్నం, తహసిల్దార్ నగేష్, ఇతర శాఖల అధికారులు తదితరులున్నారు.

## పీకలవాగుని సమగ్రంగా సర్వే చేసి..
# నివేదిక ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

తెచ్చారన్నారు. పీకలవాగుని సమగ్రంగా సర్వే చేసి, పూర్తీ స్తాయి వివరాలు అందించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. పీకలవాగులో పూడిక తీయడానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పీకలవాగు చుట్టూ ప్రక్కల నివాసాల వారు వ్యర్ధాలను అందులో వేస్తున్నారని, అలా వేయకుండా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు అవగాహన కల్గించాలని, అవసరమైతే అపరాధ రుసుం విధించాలన్నారు. కోబాల్ట్ పేటలో లో లెవల్ ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణాలకు అంచనాలు సిద్దం చేయలని ఈఈని ఆదేశించారు. శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ పీకలవాగులో పూడిక తీయక పోవడం, ఆక్రమణల వలన వర్షాకాలం స్థానిక ప్రజలు మురుగులోనే నివాసం ఉండాల్సి వస్తుందన్నారు. నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లను కూడా మాస్టర్ ప్లాన్ మేరకు విస్తరణ చేయాలని కోరారు. వాగుపై ఉన్న కల్వర్ట్ ల మరమత్తులను కూడా చేపట్టాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈ వేణు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్డీజీ సూచికల లక్ష్యాలు
# నూరు శాతం అధిగమించాలి

మొదటి పేజీ తరువాయి

ఏ తమీమ్ అన్సారియా స్వర్ణాంధ్ర సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పై అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికలు జిల్లాస్థాయి, మండలస్థాయి లో నిర్దేశించిన లక్ష్యాలు, వాటిలో సాధించినవి, కీ పర్ఫామెన్స్ ఇండికేషన్లో (కెపీఐ) నమోదు చేసిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించి అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికలకు సంబంధించి అన్ని శాఖలకు నెలవారీగా జిల్లా, మండల స్థాయి కి నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా అధిగమించేలా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సూచికల మ్యాపింగ్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉండేలా ప్రణాళిక అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి, మండల స్థాయిలో పూర్తి అయిన సూచికలు కేపీఐ లో నమోదు చేసి సంబంధిత రాష్ట్రస్థాయిలో కార్యాలయాల్లో ఆమోదించేలా జిల్లా అధికారులే పర్యవేక్షించాలన్నారు.ప్రతి నెల చివరి వారం అన్ని శాఖలు అధికారులతో సీపీఓ అధికారులు సమావేశం నిర్వహించి ఎస్డీజీ ఇండీకెట్స్ కేపీఐ లో నమోదు, పెర్ఫార్మెన్స్ పై వివరాలు సిద్ధం చేసి అందించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, సీపీఓ శేషశ్రీ, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, డ్వామా పీడీ శంకర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ, ఆర్ అండ్ బీ డిప్యూటీ ఎస్ఈ హజరతయ్య, డీఆర్డీఎ పీడీ విజయలక్ష్మి, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, జిల్లా పశుసంవర్ధ శాఖ జెడీఎ కెవీవీ సత్యన్నారాయణ, డీపీఓ సాయి కుమార్, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి , ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, హౌసింగ్ పీడీ ప్రసాదు, ఆర్టీసీ ఆర్ఎం జె.సామ్రాజ్యం, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీందర్, ఎపీఎంఐపీ పీడీ వజ్రశ్రీ, ఎక్సైజ్ డీసీ అరుణ, ఐసీడీఎస్ పీడీ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన ఆర్ జె సి ఆజాద్

**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో త్వరలో జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లను ఆర్ జె సి చంద్రశేఖర ఆజాద్ బుధవారం ఉదయం ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తో కలిసి దేవస్థానంలో ఏర్పాటు చేస్తున్న శివరాత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను తాగునీరు మజ్జిగ పాలు సరఫరా పాయింట్లను పరిశీలించారు. మహాశివరాత్రి రోజున తెల్లవారుజామున మూడు గంటల నుండి భక్తులకు సాధారణ దర్శనాలు అందుబాటులోకి రావాలని ప్రతి భక్తులకి స్వామివారి దర్శనం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వీఐపీలు స్వామివారి దర్శనానికి వచ్చిన సమయంలో తగు ఏర్పాటు చేయాలని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ కు సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆర్ జె సి సూచించినట్లు లీలా కుమార్ తెలిపారు



# చేబ్రోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో డీఈఓ తనిఖీలు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష చేబ్రోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు, ఎస్ ఎన్ గవర్నమెంట్ హై స్కూల్ చేబ్రోలు, ఎంపీపీ ఎస్ పాఠశాల చేబ్రోలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా నారాకోడూరు పాఠశాలలో9వ తరగతి విద్యార్థులకు ఒక పాఠ్యాంశం బోధించి పిల్లల సామర్థ్యాలు, వారు రోజువారి కార్యక్రమాలు, ఈ విద్యా సంవత్సరంలో వారు రాసిన పరీక్షల వివరాలు, మార్కులను తెలుసుకున్నారు విద్యార్థులకు పలు ప్రశ్నలతో సమాధానం రాబట్టారు ఈ సందర్భంగా విద్యార్థులందరూ చాలా చక్కగా నోటు పుస్తకాలు మరియు ఏకరూప దుస్తులు చక్కగా ఉండటం పట్ల వారిని అభినందించారు 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక తీరు, 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం అందిస్తున్న అల్పాహారం గూర్చి తెలుసుకొని పాఠశాలను సమర్థవంతముగా నిర్వహిస్తున్న పాఠశాలప్రధానోపాధ్యాయుడు శ్రీఏడుకొండలు ను అభినందించారు అనంతరం చేబ్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులసామర్థ్యాలు మరియు ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థుల ప్రశ్న పత్రాలు తనిఖీ చేసి, అనంతరం పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మమ ధ్యాహ్నబడి భోజనాన్ని అమలు చేస్తున్న తీరును, రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజననాణ్యత విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాజీ పడవద్దని అదేవిధంగా భోజనం వడ్డించే ప్రాంతమంతా పరి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు అనంతరం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ తీరును పరిశీలించి ప్రతి విద్యార్థి 100 శాతం జీఎఫ్ ఎల్ ఎన్ సాధించాలని తెలిపారు.

## 5 న గుంటూరులో డ్రగ్స్‌పై సామాజిక దండోరా ర్యాలీ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సమాజానికి, యువతకు ప్రాణహానీ కలిగించే డ్రగ్స్ పై గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో చలో గుంటూరు పేరిట సామాజిక దండోరా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తెలిపారు. బుధవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గుంటూరులోని జ్యోతి రావు పూలే విగ్రహం నుండి జాషువా విగ్రహం వరకు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులు చైతన్య ర్యాలీ చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమానికి గుంటూరు ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నజీర్, గుంటూరు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొంటారని బాలకోటయ్య వివరించారు.



## అన్నక్యాంటీన్లలో సకాలంలో

# ఆహార సరఫరా చేయాలి

**– నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లలో ఆహార సరఫరా నిర్దేశిత సమయానికి అందించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహార సరఫరా నిర్దేశిత సమయానికి జరిగేలా నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. క్యాంటీన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వ్యర్థాలను నేరుగా డ్రైన్ లోకి వేయకుండా మెష్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్యాంటీన్లకు వచ్చే ప్రజలతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.



## ప్రజల ఆస్తిని వ్యక్తిగత ఆస్తిగా

# భావించిన జగన్మోహన్ రెడ్డి

**తాడికొండ మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తిని తన వ్యక్తిగత ఆస్తిగా భావించి పట్టాదారు పాసుపుస్తకాల పైన,భూమి సరిహద్దుల రాళ్లపైన, తన బొమ్మని ముద్రించి ప్రజలను,రైతులను,తీవ్ర మనోవేదనకు గురి చేశాడని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ దుయ్యబట్టారు.బుధవారం నాడు మేడికొండూరు గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజముద్రతో రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నదని దీనివల్ల రైతు చాలా సుఖవంతంగా ఎటువంటి భయభ్రాంతులు లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నాడని,గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తానని హామీ నిలబెట్టుకున్నారని ఆయన తెలియజేశారు. రైతుల అభ్యున్నతి కొరకు కూటమి ప్రభుత్వం సబ్సిడీ పైన డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయ పనిముట్లను, స్ప్రింకర్లను అందజేస్తున్నదని, గత ప్రభుత్వం వీటిని పూర్తిగా విస్మరించి రైతుల నోట్లో మట్టి కొట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పలువురు ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా

## గురజాలలో విస్తృత ప్రచారం చేసిన మట్టజయకర్



**గురజాల మేజర్ న్యూస్:** బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో మట్టా జయకర్ గురజాలలో న్యాయస్థాన భవనముల సముదాయంలో బార్ అసోసియేషన్ నందు ప్రధాన కార్యదర్శి కత్తి చలమరాజు బార్ అసోసియేషన్ సభ్యులు కలకండ ఆంధ్రయ కరచని కోటేశ్వరరావు తాళ్లూరు సాల్మన్ రాజు కందుకూరి సువర్ణ కుమార్ బొల్లంపల్లి సైదులను కలుపుకొని ప్రచారం నిర్వహించారు అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది జక్కా చెన్నకేశవరావు సంయుక్త కార్యదర్శి డి లింగరాజు డి కిరణ్ దాస్ పి సురేష్ చల్లా తిరుమలేశ్వరరావు కె నాగలక్ష్మి టీబీవీ సుబ్బమ్మ జిల్లా కోర్టు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏపీపీలు కందిమల్ల సూర్యరాజు షేక్ జానీ భాషలను ఓటు తనకు వేయాలని మట్టా జైకర్ కోరారు మట్టా జైకర్వెంట విశ్వనాథం బాబు తదితరులు ఉన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో మట్టా జయకర్ గురజాలలో న్యాయస్థాన భవనముల సముదాయంలో బార్ అసోసియేషన్ నందు ప్రధాన కార్యదర్శి కత్తి చలమరాజు బార్ అసోసియేషన్ సభ్యులు కలకండ ఆంధ్రయ కర్ర చిన్న కోటేశ్వరరావు తాళ్లూరు సాల్మన్ రాజు కందుకూరి సువర్ణ కుమార్ బొల్లంపల్లి సైదులను కలుపుకొని ప్రచారం నిర్వహించారు అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు సీనియర్ న్యాయవాది జక్కా చెన్నకేశవరావు సంయుక్త కార్యదర్శి డి లింగరాజు డి కిరణ్ దాస్ పి సురేష్ చల్లా తిరుమలేశ్వరరావు కె నాగలక్ష్మి టీబీవీ సుబ్బమ్మ జిల్లా కోర్టు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ఏపీపీలు కందిమల్ల సూర్యరాజు షేక్ జానీ భాషలను ఎం ప్రసాదరావు ఎం శ్రీనివాసరావు ఎన్ శ్యామలాదేవి లను ఓటు తనకు వేయాలని మట్టా జయకర్ కోరారు మట్టా జయకర్ వెంట విశ్వనాథం బాబు కర్ర గిరిబాబు తదితరులు ఉన్నారు.



## సంత్ రవిదాస్ 649 జయంతి వార్షికోత్సవాలు

**వినుకొండ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా,వినుకొండ ఆర్టీసీ సెంటర్ నందు సంత్ రావిదాస్ 649 జయంతి వారోత్సవాలలో వేడుకలలో భాగంగా వినుకొండ పట్టణం లోని 27 వార్డ్ లో ఆర్టీసీ డిపో వద్ద గల చర్మకారులు చేతి చేతి వృత్తిదారులైనటువంటి సంపేగుల యేసు, దాసరి కోటయ్య, మల్లారపు సుబ్బయను ఈ సందర్భంగా దుశ్శాలవలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర యస్సి మోర్చా ఉపాధ్యక్షులు ఎనుముల నాగశ్వరావు గారు మాట్లాడుతూ పూజ్య సంత్ రవిదాస్ తన భక్తిగీతాల ద్వారా భక్తి ఉద్యమానికి తెరతీశారు.తన భక్తిగీతాల ద్వారా పండితులు, మహారాజులు, సామాన్యులు, పామరులు అందరూ వారి భక్తులయ్యారు.సుమారు 120 సం.లు వారు జీవించారు. మానవత్వమే పరమ ధర్మం' అని వారు బోధించారు. సంత్ చెప్పే ప్రతీమాట– అనుభవం,అధ్యయనం, అవగాహన,మానవతావాదం నుంచి పుట్టుకొచ్చినవే. అయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్బారావు జిల్లా ర్ మోర్చా అధ్యక్షులు తిలక్ నాయక్ బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేడం రమేష్, గిరిజన మోర్చా జోనల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు నాయక్ బీజేపీ యస్సి మోర్చా నాయకులు ముట్లూరి భాస్కర్ బీజేపీ యస్సి సీనియర్ నాయకులు కోటయ్య సీతమ్మ నాయక్ కూటమి నాయకులు గుడిపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటపై మిర్చి రైతుల అవగాహన సదస్సు




**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ నందుగల శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం ఆవరణలో మిర్చి రైతుల ప్రాంతీయ సెమినార్ నిర్వహించారు భారత ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారులు సంఘాలను బలోపేతం చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తుందని సుగంధ ద్రవ్యాల బోర్డు సభ్యులు కొత్తూరి వెంకట సుబ్బారావు అన్నారు ఆ ఏంది కార్యక్రమాన్ని సెర్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుగంధ ద్రవ్యాల బోర్డు వారు మిర్చి రైతుల ప్రాంతీయ సెమినార్ ను వినుకొండలో మంగళవారం నిర్వహించడం ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఆయన మాట్లాడుతూ రైతుల కోసం భారత ప్రభుత్వం వివిధ దేశాలలో వాణిజ్య ఒప్పందాల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తుందని నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందించటం ద్వారా మెరుగైన ధర లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుగంధ ద్రవ్యాల బోర్డు డిప్యూటీ డైరెక్టర్ అన్నన్ దేటో బర్మా మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల బోర్డు ద్వారా మిర్చి రైతులను ఎగుమతులకు ఉన్న అవకాశాలను వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డ్ జిల్లా అధికారి శరత్ బాబు, మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు లభించే వివిధ రకాల పథకాలను విలువ ఆధారిత ఉత్పత్తులను వస్తువులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా విలువ జోడించటాన్ని వివరించారు మిరప లో వచ్చే చీడపీడలను నివారించడం గురించి వ్యవసాయ అధికారి వరలక్ష్మి, వివరించగా మిర్చి పంటను విలువ జోడించడం ద్వారా మెరుగైన లాభాలు ఆర్జించి వచ్చని ఆంజనేయులు నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి నబి రసూల్, సెర్ప్ సమస్త అధ్యక్షులు ఎం మన్న ప్రసాద్, సుగంధ ద్రవ్యాల బోర్డు అధికారి గురు ప్రసాద్, సెర్ప్ సంస్థ సభ్యులు నాగరాజు, శివ, యాకోబు, సుమంతి, తదితరులు పాల్గొన్నారు

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం పరిశీలించారు. గుంటూరు పట్టణం కె.వి.పి కాలనీ రెండవ లైన్ లో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వే చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు నేరుగా యాప్ లో నమోదు చేయడం జరుగుతోంది. సర్వే ను పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సర్వే ద్వారా ఆయా కుటుంబాల అవసరాలు తెలుసుకుని, ఆ మేరకు వాటికి పథకాలు అమలు చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని కుటుంబాలను ఆయా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సందర్శించి తప్పులకు తావులేకుండా యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర పాలక సంస్థ ఉప కమిషనర్ బి. శ్రీనివాస రావు, స్వర్ణ సచివాలయాల సమన్వయకర్త మోహన్ రెడ్డి, వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీనివాస రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కలిపి వైసీపీ నేతలు చేయరాని తప్పు చేశారు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి సేవను మహాభాగ్యంగా భావించి చేయాల్సిన చోట అవినీతి చేయడం వైసీపీకి మాత్రమే సాధ్యమైందని నరసరావుపేట జనసేన పార్టీ ఇన్చార్జి జిలాని అన్నారు. నరసరావుపేట లోని జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి జిలాని, ఏపీ స్టేట్ రోడ్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ వీరవల్లి వంశి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన ఇంచార్జి జిలాని మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతిని భ్రష్టుపట్టించారని, వైసీపీ పెద్దలు తిరుపతిని కేవలం ఆదాయ వనరుగా మాత్రమే చూశారని ఆరోపించా రు. పాలు, పెరుగు, వెన్న లేకుండా నెయ్యి ఎలా వస్తుందో వైసీపీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కలిపి వైసీపీ నేతలు చేయరాని తప్పు చేశారని, ఇది క్షమించరాని నేరమని పేర్కొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి తప్పు చేసిన ఎవరినీ వదలడని హెచ్చరించారు. వీరవల్లి వంశి మాట్లాడుతూ స్వామి సేవను మహాభాగ్యంగా భావించి చేయాల్సిన చోట అవినీతి చేయడం వైసీపీకి మాత్రమే సాధ్య మైందని విమర్శించారు. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని హిందువులు తీవ్రంగా భావిస్తున్నారని తెలిపారు. కెమికల్స్ కలిపి నెయ్యి తయారు చేయడం సిగ్గుచేటని, తిరుమల లడ్డులో కల్తీ చేసి వైసీపీ నేతలు క్షమించరాని నేరానికి పాల్పడ్డారని జిలాని అన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### ఏపీ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ అమరావతి రాష్ట్ర నాయకులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ ని కలిసి రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బకాయిలపైన, 1-7-2023 నుంచి రావాల్సిన 12 వేతన సవరణ కమీషన్ ను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్ సమావేశాల్లో చర్చించి, పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈలోగా ఉద్యోగులకు ఐఆర్ ప్రకటన చేసేవిధంగా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పి ఆర్ సి అమలు చేయాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయలకు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులకు డిసిప్లినరి ప్రొసిడింగ్ లపై వన్ టైం సెటిల్మెంట్ చేసేవిధంగా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రెండు సరెండర్ లీవు బిల్లులు చెల్లించాలని, పెండింగ్ బకాయిలపై షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు, ప్రధాన కార్యదర్శి చాంద్ బాష, సంయుక్తంగా కార్యదర్శి జి.శ్రీనివాసరావు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సుమిత్రా దేవి, దుర్గాదేవి, గుంటూరు జిల్లా నాయకులు, బి.కోటేశ్వర రావు, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్ 2కే26

- జాతీయ స్థాయిలో పోటీలు, పోటీలకు ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు
- లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డా. కొమండూరి రామాచారి
- విజేతలకు రూ.15 లక్షలకు పైగా నగదు బహుమతులు




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న మరో అతిపెద్ద యూత్ ఫెస్టివల్ "విజ్ఞాన్ మహోత్సవ్2కే26"కు సన్నాహాలు పూర్తయ్యాయని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ బుధవారం తెలిపారు. ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు మూడు రోజుల పాటు ఈ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహోత్సవ ప్రారంభ వేడుకలకు ఇండియన్ ప్లేబ్యాక్ సింగర్, కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమండూరి రామాచారి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. 7వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు 2025 ఏసియన్ చాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. మహోత్సవ్‌లో రెండో రోజున ఇండియన్ ఫిల్మ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం, మూడో రోజున ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ దీక్షిత్ శెట్టి సందడి చేస్తారని వెల్లడించారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 50 వేల మందికి పైగా విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. పోటీల విజేతలకు మొత్తం రూ.15 లక్షలకు పైగా నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మహోత్సవంలో మొత్తం 80కు పైగా ఈవెంట్లు నిర్వహించనున్నారు. స్పోర్ట్స్ ఫీట్ విభాగంలో పారా స్పోర్ట్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్, యోగా, పారా క్రికెట్, టెన్నికాయిట్, తైక్వాండో, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మ్యూజిక్, డాన్స్, డ్రామాటిక్స్, డిజిటల్ స్టోరీ టెల్లింగ్ అండ్ క్రియేటివ్ మీడియా, లిటరేచర్, విజువల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, ఫ్యాషన్ డిజైన్ అండ్ స్టైలింగ్, స్పాట్‌లైట్, గేమింగ్, రోబో గేమ్స్, లిటరరీ ఈవెంట్స్, పర్ఫార్మింగ్ ఆర్ట్స్ వంటి సాంకేతిక, సాంస్కృతిక విభాగాల్లో కూడా జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లలో అధికారులు తీరు మెరుగుపరుచుకోకుంటే కఠిన చర్యలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరాన్ని గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ (జివిబి) ఫ్రీ నగరంగా తీర్చిదిద్దుకోవాలని, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల నూరు శాతం వసూళ్లు కావాలని, ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పనితీరు మెరుగుపరుచుకోకుంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత వార్డ్ ల వారీగా మైక్రో ప్యాకెట్స్, కార్మికుల హాజరు, రోజువారీ సేకరించాల్సిన చెత్త, ఏటుకూరు పాయింట్ కి డివిజన్ల వారీగా వచ్చిన చెత్త, జివిబిలు తదితర వివరాలు ఇన్స్పెక్టర్లను అడిగి మాట్లాడుతూ, రానున్న 2 వారాల్లో జివిబిలు లేని నగరంగా ఉండాలని, అందుకు ఎస్ఎస్ లు మరింతగా పర్యవేక్షణ చేయాలన్నారు. నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం, కమర్షియల్ చెత్త సేకరణ ఏజన్సీలు సక్రమంగా ఉంటే జివిబిలు ఉండవన్నారు. అప్పటికీ చెత్త రోడ్ల మీద, డ్రైన్లలో వేసే వారిపై అపరాధ రుసుం విధించాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గుంటూరు నగరంలో అవసరమైనదానికి మించి కార్మికులు విధుల్లో ఉంటున్నారని, అదనంగా కూడా కార్మికులను రోజువారీ వేతనంపై తీసుకుంటున్నా, ప్రణాళికాబద్ధమైన కృషి లేకపోవడం వలనే పారిశుధ్యంపై ప్రజల్లో అసంతృప్తి ఉంటుందన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కార్మికులు హాజరు గూగుల్ స్ప్రెడ్ షీట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. ఎస్జీటీ, ఎస్డబ్ల్యుఎం గైడ్ లెన్స్ మేరకు ప్రతి ఇంటి నుండి తడిపొడిగానే చెత్త సేకరణ జరగాలన్నారు. కార్మికులు ఎక్కడ ఎంత మంది క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉంటుంది, ఎవరు ఎక్కడ పని చేస్తుంది, వారి హాజరు తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన ఉందని, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు నిర్దేశిత సమయం విధుల్లో ఉండాలన్నారు. మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ చేయకపోవడం వలన డ్రైన్లలో మురుగు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక నుండి మధ్యాహ్నం సమయంలో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. ట్రేడ్ లైసెన్స్ ల పై కూడా దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్కరూ పని తీరు మార్చుకొని, స్వచ్ఛ లీగ్ సిటి స్థాయిలో ఉన్న గుంటూరు నగరాన్ని అదే స్థాయిలో ఉండేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, డిఎస్ఓ ప్రసాద్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సమన్వయంతో కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే డా॥ చదలవాడ

### సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట కోటప్పకొండ తిరునాళ్ల ఈ నెల 15వ తేదీన జరగనున్న శ్రీ త్రికోటేశ్వర స్వామి తిరునాళ్ల నిర్వహణపై బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు ఆనం రామ నారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల,జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, ఎమ్మెల్యే లు పత్తిపాటి పుల్లారావు, జి వి ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, పాల్గొని ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరునాళ్లకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయా లని ఆదేశించారు. కొండపైకి నడక ద్వారా క్యూ లైన్లలో వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగ కుండా మజ్జిగ, మంచినీరు సమృద్ధిగా అందేలా చూడా లని తెలిపారు. అలాగే వృద్ధులు, వికలాం గులు సులభంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక వాహ నాలు మరియు అవసరమైన ఇతర సౌకర్యా లు కల్పించాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు వెంటనే వైద్య సేవలు అందేలా ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పల్నాడు జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. తిరునాళ్ల సమ యంలో లో ఓల్టేజ్ లేదా విద్యుత్ అంతరాయా లు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే లా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. వేలాదిగా వచ్చే భక్తుల దృష్ట్యా పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ పనులను సమర్థవంతంగా నిర్వహిం చాలని, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల ని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమిష్టి కృషితో కోటప్పకొండ తిరునాళ్లను విజయ వంతం చేసి జిల్లా ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. కోటప్పకొండ తిరుణా లకు 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి గారు గత సంవత్సరం వివిధ దేవాలయాలనుండి 70 లక్షలు కోటప్పకొండకు అప్పుగా ఇప్పించామని ఆ నిధులలో 12 లక్షల వరకు తిరిగి చెల్లించారని మిగతా 58 లక్షలు రుణమాఫీ చేయడం జరిగిం దని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు కోటప్పకొండ అభివృద్ధికి తన వంతు సహాయ సహకార ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు తిరిగి అమలు చేయాలి




**వినుకొండ మేజర్ న్యూస్ :** కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధత చేయాలి వినుకొండ ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ వినుకొండ పట్టణంలోని శివయ్య భవనంలో జరిగిన వామపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ట్రేడ్ యూనియన్ నాయకులు మారుతి వరప్రసాద్ కె. హనుమంత రెడ్డి టి. ఆంజనేయులు తదితరులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చింది మొదలుకొని గత ప్రభుత్వాలు సాధించి పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను కార్పొరేట్ కంపెనీలకు అంబానీ అధానీలకు దోచిపెడుతున్నారని సంపద సృష్టిస్తున్న కార్మికులు కష్టజీవులు రైతు రైతులు రైతు కూలీలకు జీవన పరిస్థితులు దయనీయంగా మారుతుంటే వారి జీవన పరిస్థితులు మెరుగుపరచవలసిన కేంద్రం పబ్లిక్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తూ బడా పెట్టుబడిదారులకు భూములను ప్రభుత్వ రంగ పరిశ్రమలను వారు చౌకగా ధారా దత్తం చేస్తున్నారని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలుకొని ఇప్పటివరకు లక్ష అరవై వేల మంది రైతాంగం ఆత్మహత్యల పాలయ్యారని వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకొస్తే సంవత్సరం పైబడి రైతాంగం విరోచిత సమ్మె పోరాటం చేసిందని ఫలితంగా చట్టాలను రద్దు చేసుకున్నానని నరేంద్ర మోడీ ప్రజలకు క్షమాపణ చెప్పి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తానని రైతులకు రైతు సంఘాలకు వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని కార్మికులపై ఉక్కు పాదం మోపి కార్మిక చట్టాలను కాలరాసి లేబర్ కోడ్లను అమలు చేస్తుందని ఫలితంగా కార్మికులు యూనియన్లు పెట్టుకోవడానికి వీలులేదని కష్టానికి తగ్గ ఫలితాన్ని వేతనాలను కూలి రేట్లను పెంచమని అడిగే హక్కు లేదని కార్మికులకు సమ్మె చేసే హక్కులను తొలగించారని ఫలితంగా పెట్టుబడిదారీ వర్గానికి శ్రమ దోపిడీ రోజుకు 12 గంటలు పని విధానాల అమలు చేసి శ్రమ దోపిడీ కి మార్గం సుగమం చేసిందని కార్మికుల జీవితాలు అనారోగ్యాల పాలై ప్రశ్నించే హక్కుని సమ్మె చేసే హక్కులను వేతనాలు పెంచే హక్కుని పూర్తిగా కోల్పోతారని వారు కేంద్రాన్ని విమర్శించారు. దేశంలో అధిక ధరలు పెరిగిపోయాయని మోడీ అధికారంలోకి వచ్చిన ఈ 12 సంవత్సరాల లో సామాన్యుడు వాడుకునే సరుకులు పెట్రోలు, డీజిలు గ్యాస్ రేట్లు మూడు రెట్లు విరిగిపోయాయని సామాన్య ప్రజల జీవితాలు కకావికలై పోతున్నాయని విమర్శించారు. సోమవారం నాడు ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో మన ఆంధ్రప్రదేశ్ కు సవతి తల్లి ప్రేమ చూపారని విభజన హామీల మేరకు చట్టప్రకారం రావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చలేదని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని నియంత పాలన కొనసాగిస్తున్నదని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయని ఫిబ్రవరి 12న కేంద్ర కార్మిక రైతు సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారన్నారు. వినుకొండ నియోజకవర్గం లోని పల్నాడు జిల్లాలోని కార్మిక వర్గం రైతు వర్గం ప్రజానీకం ఈ సమ్మెను విజయవంతం చేయడం ద్వారా నియంతృత్వ బిజెపి ప్రభుత్వానికి సరియైన బుద్ధి చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా వివిధ కార్మిక సంఘాల నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము బొంకూరు వెంకటేశ్వర్లు సురేష్ రాజా ఆంజనేయులు షేక్. మస్తాన్వలి, షేక్ ఫిరోజ్, మునగపాటి ప్రసాద్, బత్తుల వెంకట్రావు, కే మల్లికార్జునరావు బాలకోటిరెడ్డి సంపెంగుల అబ్రహం రాజు యేసు పాదం తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆంజనేయస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు




**తెనాలి మేజర్ న్యూస్ :** తిరుపతి దేవస్థానంలో శ్రీవారికి నిర్వహించే తిరుప్పావై సేవను తలపించే తీరుగా స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా వైఖానస ఆగమ రీతిన తిరుప్పావై సేవను బుధవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక షరాబ్ బజార్లో వేంచేసి ఉన్న శ్రీ సువర్చల సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపును పురస్కరించుకుని తిరుప్పావై సేవ ను వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి హరి ప్రసాద్ పర్యవేక్షణలో, ఆలయవంశ పారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో వైఖానస పండితులు తిరుప్పావై సేవను ఆగమోక్తంగా జరిపారు. 108 కేజీల పులిహోరను రాసి పోసి, విశేష పూజల నిర్వహించి స్వామివారికి నివేదన సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా తిరుప్పావై సేవ వైభవంగా నిర్వహించుకోవడం, భక్తులు విశేషంగా పాల్గొనడం ఓ ఆచారంగా కొనసాగుతుందన్నారు. ఆలయ అర్చకులు ఆర్ వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ తిరుప్పావై సేవ విశిష్టతను వివరించారు. 108 కేజీల పులిహార స్వామివారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయడం జరుగుతుందన్నారు. సంజీవి పర్వతాన్ని ఎత్తిన ఆంజనేయస్వామి ఆకృతిలో పులిహార ప్రసాదమును తీర్చిదిద్ది స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే తెనాలి శాఖ అధ్యక్షులు, ఐజేయూ సభ్యులు చందు సుబ్బారావు మాట్లాడుతూ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఉన్న విశిష్టత క్రమంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం, ప్రతిఏటా ఓ కార్యాచరణంగా కొనసాగుతుందన్నారు. తిరుప్పావై సేవా కార్యక్రమం అనంతరం వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. తిరుప్పావ సేవలో తహసీల్దార్ కె వి గోపాలకృష్ణ, కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి, పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గుడివాడ సాంబశివ నాగేంద్ర సత్యనారాయణ, గుడివాడ సుబ్రహ్మణ్యం, గుడివాడ శివప్రసాదరావు దంపతులు పూజారి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం సభ్యులు, శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# కమ్మ సేవా సంఘానికి రూ.10 లక్షల విరాళం



**తెనాలి మేజర్ న్యూస్ :** స్థానిక నందులపేటకు చెందిన పొట్లూరి రామ్మోహన్ రావు దంపతులు బుధవారం కమ్మ సేవా సంఘానికి రూ.10 లక్షల విరాళం అందించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రసాద్ చేతుల మీదుగా కమ్మ సేవా సంఘం నిర్వాహకులు, కుమార్ పంప్స్ అధినేత్ కొత్త సుబ్రహ్మణ్యం తదితరులకు ఆ మొత్తాన్ని అందజేశారు. వీరితో పాటు 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ రూ. 1,12500/-, ఆలపాటి పద్మా వతి రూ. 25 వేలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కమ్మ సేవా సంఘం ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఆర్థిక లేమితో బాధపడుతున్న వారికి విద్యను అందించే ఉద్దేశంతో ఈ సేవా సంఘం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కమ్మ జన కుటుంబాల్లోని విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యను అందించాలని అనుకోవడం శుభపరిణామం అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలకు అందరూ తమ వంతు సహకారాన్ని అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ వంతుగా పొట్లూరు రామ మోహన్ రావు దంపతులు ముందుకు వచ్చి పది లక్షలు విరాళం ఇవ్వడం గర్వకారణం అన్నారు. కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం మాట్లాడుతూ చాలామంది బాలికలు ఆర్థిక ఇబ్బందులతో చదువులు కొనసాగించలేకపోతున్నారని, అటువంటి వారిని గుర్తించి ఉచిత వసతి, విద్య అందించడం లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ వెంకటేశ్వరరావు, రావి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇంటి పన్నులను చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలి



**– డిప్యూటీ ఎంపీడీవో కేజీ నెహ్రూ**

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** మండల గ్రామాల్లోని ప్రజలు పంచాయతీలకు సకాలంలో ఇంటి పనులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాల ని డిప్యూటీ ఎంపీడీవో కేజె నెహ్రూ కోరారు. రే వేంద్ర పాడు, శృంగారపురం గ్రామాల్లో హౌస్ టాక్స్ ఏరియర్స్, పై పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది పనితీరును కూడా పర్యవేక్షిస్తూ, సకాలంలో ఇంటి పన్నును చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో కేజీ నెహ్రూ కోరారు.

# కోటప్పకొండలో మహాశివరాత్రి ఏర్పాట్లపై మంత్రులు చీఫ్ విప్ సమీక్ష



**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని జరుగుతున్న తిరునాళ్ల ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తో కలిసి బుధవారం పరిశీలించారు.ముందుగా త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి కొండపై జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# లయోలాలో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు లయోలా పబ్లిక్ పాఠశాలలో అండర్–17, 18, 19 కేటగిరీ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ డా. ఎస్. వెంకటేశ్వర్ విచ్చేశారు పాఠశాల కరెస్పాండెంట్ & సూపరింటెండెంట్ దావ ఆంజనేయ వి.ఎస్.నీ పరిచయం చేసి, క్రీడలో రాణించాలంటే ప్రధానంగా క్రమశిక్షణతో వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి దావ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ... తాను ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థిని. తాను చదివే రోజుల్లో క్రీడల్లో సాధించిన ట్రోఫీలను గుర్తు చేసుకున్నారు. అదే విధంగా తమకు విద్యా బుద్ధులను నేర్పించి, తాను ఈ స్థాయిలో ఉండటానికి కారకులైన గురువులను గుర్తు చేసుకున్నారు. ఇదే పాఠశాలలో విద్యా బుద్ధులను నేర్చుకుని, ముఖ్య అతిథిగా రావటం నాకు ఏంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ సహాయ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రేవ. ఫాదర్ జోసెఫ్ రాజ్, ఫాదర్ నరేష్, బ్రదర్ ఆరవింద్ ముఖ్య అతిథితో కలిసి క్రీడలను లాంఛనగా ప్రారంభించారు. పాఠశాల క్రీడా విభాగాధిపతి బాపూజీ ఇతర ఉపాధ్యాయులు క్రీడా పోటీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందించి అలరించినాయి.

# 8న కవిరాజు త్రిపురనేనిరామస్వామి చౌదరి పురస్కార ప్రదాన సభ

**– మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 8న కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార ప్రదాన సభ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం యుటిఎఫ్ హాల్లోపురస్కార ప్రదాన సభ ఆహ్వాన పత్రికలను మిగతా అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఈనెల 8న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ – జాషువా –పూలే – పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కారాలు రిటైర్డ్ డిజిపి, రచయిత ఏ.బి.వెంకటేశ్వరరావు, కవి, రచయిత్రి, నాగార్జున యూనివర్సిటీ బుద్దిస్ట్ విభాగాధిపతి ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణిలకు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా లోక్ సభ టిడిపి పక్ష నేత, నరసరావుపేట లోక్ సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, అతిథులుగా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, వి సి కె పార్టీ ఏపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.జయసుధ, బి.విల్సన్ పాల్గొన్నారు.

## డ్రైవింగ్, కంప్యూటర్ ట్యాలీ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** కారు డ్రైవింగ్, కంప్యూటర్ ట్యాలీ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 2వ తేదీ నుంచి కారు డ్రైవింగ్, 9వ తేదీ నుంచి కంప్యూటర్ ట్యాలీ కోర్స్ ల్లో ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ శిక్షణకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాశ్రీ కు చెందిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతులు, మహిళలు దరఖాస్తు చేయవచ్చని చెప్పారు. ఉచిత శిక్షణ కాలంలో ఉచిత భోజన సదుపాయము, ఉచిత హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. 19 నుంచి 50 సంవత్సరాలు వయస్సు కలిగి ఆసక్తిగల అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు కాపీ, ఆధారకార్డు కాపీ, నాలుగు పాస్పోర్ట్సైజు ఫోటోలు, 10 వ తరగతి చదివుకుని ఉన్నట్లు కాపీ జత చేస్తూ ముందుగా నమోదు చేసుకోవాలని కోరారు. డ్రైవింగ్ కోచింగ్ కు 4 వీలర్ లైసెన్స్ గాని ఎల్ ఎల్ ఆర్ గాని తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను గుంటూరు కొత్తపేట ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్ 14-1-14 డోర్ నెంబరు లో ఉన్న యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో అందజేయాలన్నారు. ఆసనపు వివరాలకు 08632336912, 9700687696, 8125397953, 9949930155, 9703405066 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని వివరించారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన క్యాటరింగ్ అసోసియేషన్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలో నూతనంగా మొట్టమొదటిసారి వినుకొండ క్యాటరింగ్ అసోసియేషన్ కార్యక్రమాన్ని క్యాటరింగ్ భవన్ నందు ఈరోజు ఉదయం సమావేశం జరిగింది ఈ సమావేశంలో క్యాటరింగ్ నియోజకవర్గ స్థాయిలో ఈ యొక్క కార్యక్రమాన్ని ఆరో తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక నరసరావుపేట రోడ్డులో గల గంగినేని ఫంక్షన్ హాల్ నందు సమావేశ నూతన కమిటీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ సైదా ప్రెసిడెంట్ అచ్యుత సుబ్బారావు, సెక్రటరీ మాడిశెట్టి అంకారావు, ట్రెజరర్ మాగులూరి సుబ్బారావు, ప్రమాణ స్వీకారం మహోత్సవం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి స్టేట్ అసోసియేషన్ కమిటీ పెద్దలందరినీ కూడా ఆహ్వానించడం జరిగింది నియోజవర్గ స్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి 5 మండలాల నుంచి వంట చేసేటువంటి వంట మాస్టర్స్ క్యాటరింగ్ చేసేటటువంటి క్యాటరింగ్ ఓనర్స్ అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని తమ తమ సభ్యత్వాలను నమోదు చేసుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ వారందరూ గోద ప్రతులను అయ్యప్ప క్యాటరింగ్ హాలులో ఆవిష్కరించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు జాజుల మాల్యాద్రి మాట్లాడుతూ క్యాటరింగ్ చేసే వారందరూ రెండు ఫోటోలు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా ఈ ఒక్క కార్యక్రమానికి వచ్చే వారందరూ తీసుకుని రావాలని వారు తెలియజేశారు స్థానికంగా ఎదుర్కొన్నటువంటి సమస్యలు ఎటువంటి లేకుండా కలిసికట్టుగా వ్యాపారాన్ని అద్భుతంగా మంచి వాతావరణం లో చేయడానికి మనలో ఉండే సమస్యలు మాట్లాడడానికి ఇటువంటి కమిటీ ఉంటే అందరికి బాగుంటుందని వారు తెలియజేసారు.

## ఈ నెల 9న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు : జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి**



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఈనెల తొమ్మిదవ తేదీ నుండి ఇరవై రోజుల పాటు ఎంటర్ ప్రెన్యూర్ షెల్యూర్ షిప్ - కమ్ - స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే క్రమంలో ప్రపంచ బ్యాంక్, ఎం.ఎస్.ఎ.ఈ సహకారంతో ట్రెడ్జ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎంటర్ ప్రెన్యూర్ షిప్ - కమ్ - స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా అనేక బ్యాచ్ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, ఈ శిక్షణలో భాగంగా మొదటిగా బ్రాడీపేటలోని 2/9 లో 08/12/2025 వరకు ఒక బ్యాచ్ ను 27/01/2026 వరకు మరొక బ్యాచ్ ను శ్యామల నగర్ లోని మహాత్మా గాంధీ కళాశాల ప్రాంగణంలో, అదే విధంగా 23/01/2026 వరకు మరో బ్యాచ్ ల రూపంలో విడతల వారీగా మూడు బ్యాచ్ లకు విజయవంతంగా శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. ట్రెడ్జ్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ గిరిధర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రాజెక్టు ఇంచార్జ్ అంజనీ రమేష్ (9493451637), సెంటర్ కోఆర్డినేటర్ చల్లగుండ్ల ప్రసాద్ (9493779333) లను ఫోన్ ద్వారా కానీ నేరుగా కలిసి వివరాలను తెలుసుకోవాలని కోరారు.

# స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శినిని విజయవంతం చేయాలి

## - ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ప్రత్యేక చొరవ తీసుకొని రూపొందించిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం పై బుధవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో బండి శ్రీనివాస్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని 25 గ్రామాలకు సంబంధించి ఆరోగ్య దర్శిని కార్యక్రమం కు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో వెల్లడించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామస్థాయిలో 11 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు, ఈ కమిటీకి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరిస్తారని ఎంపీడీవో పేర్కొన్నారు. ఆరోగ్య దర్శిని కార్యక్రమమును ప్రతినెల మొదటి గురువారం గ్రామ పంచాయతీల యందు నిర్వహించాలని ఎంపీడీవో పేర్కొన్నారు. ఆరోగ్య దర్శిని కార్యక్రమం వివరాలను ముందస్తు గా గ్రామ సర్పంచులకు, ఎంపీటీసీలకు, గ్రామ నాయకులకు తెలియజేయవలెనని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రతి నెలలో జరుగు ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి గ్రామంలో టామ్ టామ్ మరియు వివిధ రకముల ప్రచార సాధనముల ద్వారా ప్రజలందరికీ తెలియజేయునట్లుగా ప్రణాళిక రూపొందించుకొనవలెనని ఎంపీడీవో తెలియజేశారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయుటకు కావలసిన సదుపాయములను, అదేవిధంగా అంగన్వాడి సిబ్బందికి కావలసిన సదుపాయాలు కూడా కల్పించాలన్నారు.

**ఫణిదం పి హెచ్ సి వైద్య అధికారిణి శివ లీల**

మాట్లాడుతూ స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ద్వారా రక్తహీనత ఉన్న గర్భిణులను గుర్తించడం, పోషకాహార లోపం ఉన్న పిల్లల తల్లులను గుర్తించడం, షుగర్,బీపీ పేషంట్లను గుర్తించడం, కౌమార దశలో ఉన్న బాలబాలికలను గుర్తించడం, దుర్బల కుటుంబాలను మ్యాపింగ్ చేయడం తదితర కార్యక్రమాలను చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామంలోని ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఈ కార్యక్రమం గురించి అన్ని కుటుంబాల వారికి తెలియజేయాలని, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఓ సుధా రాణి, ఎం జీ ఓ కిషోర్ బాబు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం

**ఆరోగ్యకరమైన జీవన శైలిని క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు ద్వారా వ్యాధులను గుర్తించవచ్చు : డాక్టర్ సి ఇందిర**




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ, అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్యులు సి ఇందిర మాట్లాడుతూ సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం, మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాధులు పెరుగుతున్నాయని తద్వారా. క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయని అన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల భయపడాల్సిన పనిలేదని ముందుగానే గుర్తిస్తే పూర్తిగా అదుపులోకి వస్తుందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను గుర్తించి నయం చేసుకోవచ్చు నని అన్నారు. రేడియో, కీమో చికిత్సలు తీసుకోవాల్సిన అవసరం రావడం, నయం చేయలేని స్థితిలో ఉండడంతో అధిక మరణాలు సంభవించే అవకాశం ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని ఇంటి వద్దకే వచ్చేఆరోగ్య సిబ్బంది చే పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. స్క్రీనింగ్ ద్వారా బయటపడిన కేసులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించి వైద్య సదుపాయాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. కార్యక్రమంలో సమాజ ఆరోగ్య అధికారి బి సునీత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు, విజయ్, అలీఖాన్, శ్రీనివాసరావు, ఆశ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలము గొళ్ళమూడిపాడు, దండమూడి గ్రామముల నందు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమము నందు మండల వ్యవసాయ అధికారి ఆర్. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతము అపరాలు, తెల్ల జొన్న,మొక్కజొన్న పైర్లలో సస్య రక్షణ చర్యలు గురించి ఎరువులు యాజమాన్యము గురించి వివరించినారు. అపరాలు పైర్లులో తొలి దశలో 30 - 35 రోజుల దశలో ఒక తేలికపాటి తడి ఇచ్చి ఆ తేమలో కలుపు నివారణ చర్యలు చేపట్టవలెనన్నారు. 30 రోజుల దశలో తెల్ల దోమ నివారణకు అసిటీమిఫ్రిడ్ ఎకరాకు 60 గ్రా లేదా పిప్రోనిల్ ఎకరాకు 300 మి. లీ పిచికారి చేయవలెనన్నారు. మొక్కజొన్న పైరులో సిఫార్సు మేరకు రసాయనిక ఎరువులు వినియోగించవలెనని రైతులకు అవగాహన కల్పించినారు. విచక్షిణారహితముగా రసాయనిక ఎరువులు వినియోగము వలన నేల భు భౌతిక లక్షణములు భూసారము దెబ్బ తింటుందని రాబోయే తరములకు పంటలు పండకుండా పోతాయని తెలియజేసినారు. ప్రస్తుతము అక్కడక్కడ మొక్కజొన్న పైరులో కత్తెర పురుగు కనిపించుచున్నదని దీని నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ ఎకరాకు 100 గ్రాములు లేదా క్లోరాంట్రినిప్రోల్ ( కోరాజాన్ ) ఎకరాకు 80 మి. లీ పిచికారి చేయవలెనన్నారు. రైతులు ఈ పంట నమోదు కొరకు తమ గ్రామ రైతు సేవా కేంద్రములో వున్న వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము సాగు చేసిన పంట వివరములు ఈ పంట నమోదు చేయించుకొనవలెనన్నారు. ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ సహాయకులు పి మాణిక్యరావు, సిహెచ్ రూప ఎంపీఈఓ ఎస్ సురేష్ బాబు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గుత్తికొండ ధనుంజయరావుకు సత్కారం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఇటీవల మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులుగా నియమితులైన గుత్తికొండ ధనుంజయరావు ను గోవాడ పద్మశాలి అన్న సత్రం కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు మంగళగిరి నాంచారమ్మ ప్రాంగణంలోని శ్రీ బద్రావతి సమేత భావనారుషీ స్వామివార్ల దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. అనంతరం గోవాడ పద్మశాలి అన్న సత్రం కమిటీ 2026 నూతన క్యాలెండర్ను ధనుంజయరావు ఆవిష్కరించారు. సత్కార కార్యక్రమంలో గోవాడ శ్రీ లీల భవాని పద్మశాలి అన్న సత్రం కమిటీ పెద్దలు మాచర్ల వెంకటేశ్వరరావు, భక్తుల వెంకటేశ్వర్లు, పంచమర్తి ప్రసాద్, గోలి బాబూరావు, గోలి నాగమల్లేశ్వరరావు, జంజనం వీరాస్వామి (వీరులు) కొతరపూ వెంకటేశ్వరరావు, బట్టు శివ కోటేశ్వరరావు మరియు మంగళగిరి పట్టణ పద్మశాలి బహుత్తమ సంఘం కోశాధికారి గంజి రవీంద్రనాథ్, బిట్రా భాస్కరరావు, జంజనం భిక్షారావ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండవీడును గొప్ప పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం- ప్రత్తిపాటి

- ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు....
- పర్యాటకులకు రెండురోజుల పాటు అంతులేని ఉల్లాసం..ఉత్సాహం..
- ఆర్డీవో మధులత, ఇతర జిల్లా అధికారులతో కలిసి కొండవీడు కోటపై - ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.







**యడ్లపాడు, మేజర్ న్యూస్:** వచ్చే సంవత్సరం ఉత్సవాల నాటికి ప్రపంచ పర్యాటక ప్రదేశమైన కొండవీడు ను గొప్ప ఆధ్యాత్మిక ప్రదేశం గా తీర్చిదిద్దుతామని స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఈ నెల 7,8 తేదీలలో జరగనున్న కొండవీడు ఉత్సవాలకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రత్యేక అతిథులుగా విచ్చేయనున్నారని, మునుపెన్నడూ లేని విధంగా అనేక ప్రజారంజక కార్యక్రమాలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. బుధవారం సాయంత్రం ఆయన ఆర్డీవో మధులత, వివిధ శాఖలకు చెందిన ఇతర ప్రధానాధికారులతో కలిసి కొండవీడు కోటను సందర్శించి, ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేసిన అనంతరం ప్రత్తిపాటి, ఆర్డీవో తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో రెడ్డిరాజుల ఏలుబడికి ప్రధాన కేంద్రంగా విరాజిల్లిన కొండవీడు కోటకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, అది నేటి తరానికి తెలియచేసేలా ఉత్సవాల నిర్వహణకు సిద్ధమైనట్టు ప్రత్తిపాటి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా కొండవీడు కోటను భవిష్యత్ లో జాతీయస్థాయి పర్యాటక, ఆటవిడుపు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న చారిత్రక, పర్యాటక కేంద్రం కొండవీడు ఒక్కటేనని, ఈ ప్రదేశం అభివృద్ధితో చుట్టుపక్కల గ్రామాల రూపురుఖలు మారిపోతాయని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు.కొండవీడు కోటపై 3 ప్రధాన చెరువులున్నాయని, దేశంలో మరెక్కడా ఇలా కొండపై చెరువులున్న పర్యాటక ప్రదేశాలు లేవని ప్రత్తిపాటి తెలిపారు. కొండవీడు కోట సహా చుట్టూ మొత్తం 12,867 ఎకరాల అటవీభూమి ఉందన్నారు. ఉత్సవాలకు విచ్చేసే పర్యాటకులకు ప్రత్యేక బోటింగ్ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించినట్టుగా చౌడవరం నుంచి జాతీయ రహదారికి కొండవీడు మార్గాన్ని అనుసంధానిస్తూ టన్నెల్ నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోట దిగువన 1 టీఎంసీ నీరు నిల్వచేసేలా చెక్ డ్యామ్ నిర్మించాలన్న ఆలోచన కూడా ముఖ్యమంత్రి చేశారన్నారు. కొండవీడు ఉత్సవాల్లో భాగంగా కోటపై ప్రత్యేక బోటింగ్, హెలికాప్టర్, హార్స్ రైడింగ్, శాండ్ ఆర్ట్, లేజర్ షో లతో పాటు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా అనేక పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. రెండురోజుల పాటు అంతులేని ఉల్లాసం, ఉత్సాంతో పర్యాటకులు తమ జీవితానికి సరిపడా జ్ఞాపకాలు పొందవచ్చన్నారు. వచ్చే కొండవీడు ఉత్సవాల నాటికి కొండపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఇస్కాన్ టెంపుల్ వేణుగోపాలస్వామి, శివాలయాలను పూర్తిస్థాయిలో అధునీకరిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కొండవీడు ఉత్సవాల ప్రచార కార్యక్రమంలో భాగంగా నేటి ఉదయం చిలకలూరిపేట పట్టణంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని రైతు బజార్ నుంచి ఈ రన్ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. పర్యాటకుల మది దోచేలా ప్రత్యేక సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు : మధులత (ఆర్డీవో)....7, 8 తేదీల్లో నిర్వహించే కొండవీడు ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల మది దోచేలా ఉదయం 6 నుంచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పర్యాటకుల కోసం ప్రత్యేక ఫుడ్ జోన్ ఏర్పాటు చేశామని, అలానే కొండదిగువన సాయంత్రం 5 నుంచి రాత్రి 10 వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆర్డీవో మధులత తెలిపారు. జబర్దస్త్ బృందంతో వినోద కార్యక్రమం, గాయని గీతామాధురితో సంగీత విభావరి, లుక్స్ రాజశేఖర్ బృందంతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు ఆమె చెప్పారు. పర్యాటకుల భద్రతకు పోలీస్ విభాగం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, రెండురోజులు పోలీస్ బందోబస్త్ చర్యలు కట్టుదిట్టంగా ఉంటాయని ఆమె తెలియ చేశారు.ఎమ్మెల్యే ప్రత్తిపాటి వెంట డి.అఫ్.వో కృష్ణప్రియ, పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పోపూరి వెంకయ్య, సొసైటీ సభ్యులు మద్దినేని సుబ్బారావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, గ్రామ నాయకులు, ఎమ్మార్వో లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల హామీలు నెరవేర్చుతున్నాం రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** చేనేతలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం ఏపీ పద్మశాలీ సంఘం, చేనేత సంఘ ప్రతినిధులు వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిశారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వాల పాలనలోనే చేనేతకు స్వర్ణయుగమన్నారు. ఆనాడు ఎన్టీఆర్ నేతన్నలకు అండగా నిలిచారన్నారు.నేడు సీఎం చంద్రబాబునాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో నేతన్నల కష్టాలను మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, చేనేతలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నారన్నారు. నేతన్నలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. జనవరిలో చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల బకాయిలు అందజేశామని, రూ.1.67 కోట్ల త్రిఫ్ట్ నిధులు ఆయా బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమల్లోకి రానుందన్నారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయనున్నామన్నారు. ఈ పథకం వల్ల 1,03,454 కుటుంబాల్లో నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూరనుందన్నారు.రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకాయంలో టెక్స్ టైల్స్ పార్కులు, మెగా క్లస్లర్లు, క్లస్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వం, సీఎ చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు ఏపీ పద్మశాలీ సంఘ ప్రతినిధులు మంత్రి సవితను కలిసి, పలు సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. వచ్చే ఏప్రిల్ 26న మంగళగిరిలో పద్మశాలీ రాష్ట్ర మహా సభ నిర్వహించనున్నామని, ఆ సభలో పాల్గొనాలని మంత్రి సవితను ఆహ్వానించారు. ఇందుకు మంత్రి సవిత సుముఖం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలీ సంఘం, చేనేత సంఘ ప్రతినిధులు జె.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, వెంకట సాంబశివరావు, కొల్లి బాబూరావు, గౌరీ శంకర్రావు, తుమ్మలచర్ల గణపతి ఉన్నారు.

# బైపాస్ లో జగన్ కు ఘన స్వాగతం



- పోలీసుల పటిష్ట బందోబస్తు ,
- అభిమానుల జేబులు ఖాళీ

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు గృహానికి వచ్చిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి వైకాపా శ్రేణులు ఏటుకూరు బైపాస్ కూడల్లో బుధవారం ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి, మాజీ ఎంపీ నందిగం సురేష్, పత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్ బలసాని కిరణ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి నుంచి సర్వీస్ రోడ్డుకు చేరుకున్న జగన్ కు వారు జేజేలు పలికారు. అధిక సంఖ్యలో మహిళలు కూడా తరలిరావడం విశేషం. సర్వీస్ రోడ్డు మీదగా చుట్టుకుంట వైపు జగన్ కాన్వాయ్ బయలుదేరింది. ఇటీవల మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి వద్ద అల్లరి మూకల దాడిలో ధ్వంసం అయిన కారును ముందస్తుగా బలసాని కిరణ్ కుమార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. కాన్వాయ్ పై వెళ్తున్న జగన్ కు నాయకులు ధ్వంసం అయిన కారు చూపించారు. అనంతరం చుట్టుగుంట, కలెక్టరేట్, కంకర్ గుంట ఫ్లైఓవర్, గుజ్జన గుళ్ల మీదగా జగన్ అంబటి ఇంటికి చేరుకున్నారు.

**పోలీసుల పటిష్ట బందోబస్తు:**

మాజీ సీఎం జగన్ రాకను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతిష్ట బందోబస్తు చేపట్టారు. జాతీయ రహదారి నుంచి అంబటి ఇంటి వరకు అడుగడుగునా పోలీసులు బందోబస్తులో నిమగ్నమైనారు. జాతీయ రహదారిపై సౌత్ డిఎస్పి భానోదయ బందోబస్తు పర్యవేక్షించారు. వట్టిచెరుకూరు సీఐ రామనాయక్ ఎటుకూరు బైపాస్ కూడలిలో మైక్ ద్వారా హెచ్చరికలు జారీ చేస్తూ బందోబస్తు కొనసాగించారు.

**అభిమానుల జేబులు ఖాళీ:**

మాజీ సీఎం జగన్ పర్యటనలో జేబుదొంగలు తమ హస్త లాగాన్ని ప్రదర్శించారు. దొరికింది సందు అనుకుంటూ... పలువురు జేబు దొంగలు అభిమానుల జేబులను ఖాళీ చేశారు. జై జగన్... అనుకుంటూ ఈ కేటుగాళ్లు... గుంపులుగా నెట్టుకుంటూ జేబులని పర్సులు, సెల్ ఫోన్లు కాజేశారు. పర్సులో డబ్బులు తీసుకొని... ఏటీఎం తదితర కార్డులను కదల్చకుండా పర్సులతో సహా పక్కన పడేశారు. అదృష్టవశాత్తు పర్సు దొరికిన బాధితులు.. డబ్బులు పోతే పోనివ్వండి... హమ్మయ్య... కార్డులు దొరికాయి చాలు అంటూ ఆనందపడ్డారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం తగదు- కమీషనర్ అప్పలనాయుడు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు 14 వ వార్డు పోతురాజు కాలనీ లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలువల పూడికతీత పనులను పరిశీలించి, కాలువలలో తీసిన సిల్ట్ పోగులను వెంటనే తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. పోతురాజు కాలనీ లో పలు వీధులలో పర్యటించి బిందెల బజారు లో వున్న కల్వర్టులో పూడిక ఉండడాన్ని గమనించి జెసిబి ద్వారా కల్వర్టు లో ఉన్న పూడికను తీయించారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నది, లేనిది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించవద్దని సిబ్బందిని హెచ్చరించారు. సిల్ట్ తీసి కాలువలు శుభ్రం చేసిన అనంతరం బ్లీచింగ్ చల్లించాల్సిందిగా ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ సాగరయ్య , సిబ్బంది కి సూచించారు. 14 వ వార్డు కౌన్సిలర్ దాసరి వీర వసంతరావు, శానిటరీ సెక్రటరీ లు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# రసాయన రహిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

**– 8 మట్టి నమూనాల సేకరణను పరిశీలించిన**
**– పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె అమల్ కుమారి**



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** రసాయన రహిత వ్యవసాయంలో భాగంగా, ఎంపిక చేసిన గ్రామాలలో మట్టి నమూనాలను సేకరించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని పల్నాడు జిల్లా ఏపీ సీ ఎన్ ఎఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే అమల్ కుమారి అన్నారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీధర్ రెడ్డి తో కలిసి సేంద్రియ పంటలను సాగు చేయుచున్న పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమం లో భాగంగా అమల కుమారి మాట్లాడుతూ ఆరు గ్రామాలైన గోళ్ల పాడు, లంకెలకూరపాడు, నార్నెపాడు, పలుదేవర్లపాడు, బొల్లవరం మాదల గ్రామాలలో మొత్తం 509 మట్టి నమూనాలను నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా సేకరించడం జరుగుతుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి సేకరిస్తున్న మట్టి నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ శేషుబాబు, నార్నెపాడు గ్రామ వ్యవసాయ సహాయకుడు జి ఫిలిప్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వామ్యమవ్వాలి

**– చిలక జాన్సన్ సేవలను అభినందించిన ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఉద్యోగులు వారి స్థాయికి తగినట్లుగా సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఎక్సైజ్, ప్రొహిబిషన్ సీఐ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎనిమిదవ వార్డు నందు గల అంగన్వాడీ కేంద్రంలో మదర్ తెరిసా ఆదరణ సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో 4 అంగన్వాడీ కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి నాలుగు కుర్చీలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ తను పుట్టిన ఈ ప్రాంతానికి సేవ చేస్తున్న చిలక జాన్సన్ ను ప్రతి ఒక్క ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలి సమాజానికి తన వంతు సేవాందించాలని కోరారు. సంస్థ తరఫున అధ్యక్షులు సిఐ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చిలక జాన్సన్ ఎక్సైజ్ ఎస్ ఐ నాగలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు హేమ, హారతి, రోజా, సుజాత, ఆయలు, పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వంకాయలపాడు జాతీయ రహదారి పై గత శుక్రవారం కారు ఢీకొని తీవ్ర గాయాలతో గుంటూరు సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధ వారం వ్యక్తి మృతిచెందినసంఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలుపుతున్న వివరాల ప్రకారం మృతుడు గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన షేక్ సయ్యద్ జానీ(61)గత 40 సంవత్సరాలుగా మండలం లోని వంకాయలపాడు గ్రామంలో తన తమ్ముడు సయ్యద్ రసూల్ వద్ద నివసిస్తూ సున్నపు పనికి వెళ్తుండేవాడని, గత శుక్రవారం సాయంత్రం కూరగాయలు కొనుగోలు చేయడానికి ఎన్ ఎస్ ఎల్ స్పిన్నింగ్ మిల్ వద్దకు వెళ్లి, తిరిగి వస్తూ సుమారు 06:15 గంటల సమయంలో జాతీయ రహదారి దాటుతుండగా, గుంటూరు వైపు నుంచి చిలకలూరిపేట వైపు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన ఆ్రా39ూా0103 నంబరు గల మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు మృతుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మృతుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర చికిత్సా విభాగంలో చేర్పించగా, చికిత్స పొందుతూ బుధ వారం సాయంత్రం 04:56 గంటలకు మృతి చెందాడని ఎస్ ఐ శివరామకృష్ణ తెలిపారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బీసీల స్వాతంత్ర్య పోరాటానికి నాంది బీసీ సింహగర్జన

**–బిసిల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే**
**–ఈనెల 22న బిసి సింహ గర్జన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో కార్యక్రమం**
**–కమిటీల ప్రమాణ స్వీకారంలో బిసివై అధినేత బోడె రామచంద్రయాదవ్**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను దశాబ్దాలుగా మోసం చేస్తూ, వారి ఐక్యతను దెబ్బతీస్తున్న టీడీపీ, వైసీపీ పార్టీల రెండు నాల్కల ధోరణికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఉద్ఘాటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో, ఫిబ్రవరి 22న జరగనున్న చారిత్రాత్మక "బీసీ సింహగర్జన" మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోడె రామచంద్రయాదవ్ మాట్లాడుతూ... బీసీల ఆత్మగౌరవం, అధికారం కోసం జరిగే ఈ స్వాతంత్ర్య పోరాటంలో ప్రతి బీసీ బిడ్డ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలపై ప్రేమ ఒలకబోయడం, అధికారంలోకి వచ్చాక వారిని అణచివేయడం ప్రధాన పార్టీలకు అలవాటుగా మారిందని విమర్శించారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత బీసీలను పూర్తిస్థాయిలో వంచించే కార్యక్రమం జరిగిందే తప్ప, వారికి మేలు చేసింది శూన్యమన్నారు. తమ పార్టీ, బీసీ సంఘాలతో కలిసి డిసెంబర్ 11న బీసీల ప్రధాన సమస్యలపై చర్చించి, ప్రభుత్వానికి డిమాండ్లు సమర్పించినా, వాటిని పరిష్కరించాల్సింది పోయి బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు, కుట్రపూరితంగా చీలికలు తెచ్చేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. విజయవాడ-గుంటూరు హైవేలో, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, "పూలే-అంబేద్కర్ ప్రాంగణం"గా నామకరణం చేసిన వేదికపై లక్షలాది మందితో జరగనున్న "బీసీ సింహగర్జన" ద్వారా ఐదు ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బీసీలపై జరుగుతున్న దాడులు, హత్యలపై కనీస స్పందన లేని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తక్షణమే "బీసీ రక్షణ చట్టం" అమలు చేయాలనేది మొదటి డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు. అమరావతిలో సేకరించిన 33 వేల ఎకరాల భూమిని చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని, 50% ఉన్న బీసీలకు అందులో వాటా ఎంత అని ప్రశ్నించారు. బీసీ పారిశ్రామికవేత్తలకు, కుల సంఘ భవనాలకు కనీసం వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. తన బినామీలకు ఎంత రేటుకు కేటాయిస్తున్నారో బిసిలకు కూడా అదే ధరకు కేటాయించాలనేది రెండో డిమాండ్ అని రామచంద్రయాదవ్



తెలిపారు. నిర్వీర్యం చేయబడిన బీసీ కులాల కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, చేతివృత్తుల వారికి అండగా నిలవాలనేది తమ మూడో డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు. రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా కులగణన చేయాలనేది తమ నాలుగవ డిమాండ్ అని తెలిపారు. కులగణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని... ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదనేది తమ అయిదో డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు. మహాసభ కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాదని, బీసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నామని రామచంద్రయాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన శ్రీకృష్ణుడు-జాంబవతిల కల్యాణ మహోత్సవాన్ని యాదవ, మాదిగ దంపతులతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం, బీసీల ఆరాధ్య దైవాలైన రేణుక ఎల్లమ్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కాటమరాజు, వాల్మీకి మహర్షి, భగీరథ మహర్షి, జాషువా రుషి, భావనా రుషి, ధన్వంతరి, పోచమ్మ, వీరభద్ర స్వామి, శాలివాహన చక్రవర్తి, కాలవేలుడు, దేవన మహర్షి, నాగార్జునాచార్యులు, కనక మహర్షి, కౌండిన్య మహర్షి, త్యాగరాజు వంటి దేవతలకు, మహనీయులకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ తర్వాత, పొట్టి శ్రీరాములు, శ్రీకృష్ణదేవరాయలు, ఛత్రపతి శివాజీ, వడ్డె ఓబన్న, సుభాష్ చంద్రబోస్, దామోదరం సంజీవయ్య, తాండ్ర పాపారాయుడు, పూలే దంపతులు, చాకలి ఐలమ్మ, మాడపాటి హనుమంతరావు, బాబూ జగ్జీవన్ రామ్, భగత్ సింగ్, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మల్లాడి సత్యలింగ నాయకర్, గౌతు లచ్చన్న వంటి చారిత్రక పురుషులకు నివాళులు అర్పించడం జరుగుతుందని రామచంద్రయాదవ్ తెలిపారు.

## ప్రమాణ స్వీకార కార్యక్రమం

పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, పార్టీలో నూతనంగా నియమితులైన వివిధ కమిటీల సభ్యులచే బోడె రామచంద్రయాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలని ఆయన నూతన నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# జైలుపాలైన వ్యక్తిని జగన్ పరామర్శించడం సిగ్గుచేటు



**తెనాలి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషించి జైలు పాలైన వ్యక్తిని పరామర్శించడానికి ఒక మాజీ ముఖ్యమంత్రి రావడం సిగ్గుచేటని టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ లీగల్ సెల్ నేతలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందుపల్లి రాజారాం మాట్లాడుతూ మాజీ మంత్రి నోటికి హద్దు అదుపు లేకుండా సభ్యసమాజం తల దించుకునేలా మాట్లాడిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి రావడం ఆక్షేపనీయమని అన్నారు. సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు ఏ నాడు తన నోటితో ఎవ్వరిని తూలనాడిన వ్యక్తి కాదని ఏనాడు చట్టాన్ని ధిక్కరించిన దాఖలాలు లేవని అన్నారు. అదే సందర్భంలో అధికారాన్ని తన వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోలేదని అటువంటి వ్యక్తిని నోటికొచ్చినట్టు మాట్లాడడం తగదని అన్నారు. పరామర్శించడానికి వచ్చిన వాళ్లు ముందు మీ నాయకుల నోళ్లు అదుపులో ఉండేలా చూడాలని హితవు పలికారు. టీడీపీ పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు అన్నం పిన్నారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పరామర్శ అంటే ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఉందన్నారు. ఎందుకంటే ఆయన ఓడిపోయినప్పటి నుండి ఆయన పరామర్శలు హంతకులను జైలులో పరామర్శించడం, గంజాయి కేసులతో బెయిల్ పై బయటకు వచ్చిన వారిని, రౌడీ షీటర్లను పరామర్శించడానికి మాత్రమే వస్తారని జనం నవ్వుకుంటున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మద్ది మల్లిఖార్జునరావు, రాళ్ళపల్లి అనిత, కోటా రమేష్, శ్రీనివాస గౌడ్, కిషోర్, వేములపల్లి శ్రీనివాస్, పూర్ణ, శ్రీలక్ష్మి, బాలకృష్ణ తదితరులున్నారు.

# పేదల కడుపు కొడుతున్న కేంద్రం

**తెనాలి, మేజర్ న్యూస్ :** కేంద్రం లో మోడీ బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టం మార్చి పేదల కడుపు కొట్టిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి విమర్శించారు. బుధవారం సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి తో కలిసి ఉపాధి కూలీల తో మాట్లాడారు. చట్టం ఉన్నప్పుడు సంవత్సరంలో సరాసరి 50 రోజులు మించి పనులు జరగటం లేదని ఇప్పుడు చట్టం రద్దుచేసి 125 రోజులు పనులు కల్పిస్తామని చెప్పటం హాస్యాస్పదం అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు ఇచ్చేవని పేర్కొన్నారు. మారిన విధానం ప్రకారం కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలని పేర్కొంటూ విడ్డూరంగా ఉందన్నారు. 10 శాతం నిధులు కేటాయించి 50 రోజులు నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు పనులు చూపించలేదని అప్పుల్లో ఉన్న రాష్ట్రాలు 40 శాతం భరించటం ఏవిధంగా సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరిగిపోవడం వలన పని దినాలు తగ్గిపోయాయని మరోవైపు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్నింటిన నేపథ్యంలో కూలీల బ్రతుకు దినదిన గండం గా మారుస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈనెల 5వ తేదీ నుండి ప్రతి గ్రామ సచివాలయంలో కూలీలు సంతక సేకరణ చేసి అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని ఆయన కోరారు.



# సాయం పేరుతో మోసం

**తెనాలి మేజర్ న్యూస్ :** కుమారుడు అమెరికా వెళ్లేందుకు సాయం చేమని బంగారం, వెండి, నగదు తీసుకుని మోసం చేయడంపై త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని సుల్తానాబాద్ కు చెందిన కృష్ణవేణికి గుంటూరుకు చెందిన రాధిక పరిచయమైంది. తనకుమారుడు అమెరికా వెళేతున్నాడని, బ్యాంక్ లోన్, వీసా కోసం డిపాజిట్ చూపించాలంటూ రాధిక కృష్ణవేణి వద్ద 750 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి, రూ. 23 లక్షల నగదు తీసుకుంది. ఎన్ని సార్లు అడిగినా తిరిగి ఇవ్వకపోవడంతో పోలీసులను ఆశ్రయించగా త్రీ టౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

## ఉండవల్లి శ్రీదేవికి జన్మదిన శుభాకాంక్షలు

### - ఎస్సీ సెల్ నాయకులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, తాడికొండ మాజీ శాసనసభ్యులు డా॥ ఉండవల్లి శ్రీదేవి జన్మదినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి ఎస్సీ సెల్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం తాడేపల్లిలో ఉన్న ఆమె కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుకా చంటి, నియోజకవర్గ అధికార ప్రతినిధి బొజ్జా కాంతారావు, నియోజకవర్గం కార్యనిర్వహణ కార్యదర్శి, వెంకట్రావు, నియోజకవర్గ ఎస్ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు బొక్క సంగీతరావు, 19 వ వార్డు అధ్యక్షులు చేవూరి జయరాం తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి యార్డ్ డైరెక్టర్ ను అభినందించిన ఎమ్మెల్యే బూర్ల



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు మిర్చి యార్డ్ డైరెక్టర్ గా నియమితులైన గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఇమ్మడి వెంకట మహాలక్ష్మీ కి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా॥ బూర్ల రామాంజనేయులు అభినందనలు తెలిపారు. వెంకట మహాలక్ష్మి భర్త ఇమ్మడి సీతా లీల మల్లేశ్వరరావు గుంటూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా దంపతులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నులకపేటలో డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నులకపేటలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం నుంచి డ్రైనేజీల నిర్మాణానికి రూ.21 లక్షల 80 వేల నిధులు మంజూరు కావడంతో బుధవారం స్థానిక నాయకులు డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నులకపేటలో మురుగునీరు వెళ్ళేందుకు మార్గం లేక ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడటాన్ని తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, స్థానిక ప్రజలు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వం నుంచి విడతల వారిగా నిధులు మంజూరు చేయిస్తున్నారు. వారం రోజుల క్రితం రూ.26 లక్షలు మంజూరు కాగా తాజాగా ప్రభుత్వం నుంచి రూ.21 లక్షల 80 వేలు మంజూరు కావడంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ స్థానిక ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజీ పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తగ్గి ప్రజలకు స్పష్టమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వరరావు, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కరరావు, సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ కాటాబత్తుని నిర్మల, ఉద్దంటి ధనుష్, షేక్ సైదా, పోతాబత్తుని శ్రీనివాస్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కామన్ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్ ను పద్మస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చుండూరు భాస్కరరావు అందజేశారు. పాఠశాలలో 147 మంది విద్యార్థులకు పరీక్ష, అట్ట, పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సులను అందజేశారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 430 మంది బాలబాలికలకు పెన్నులు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు అందజేస్తున్న భాస్కరరావును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి కృష్ణారావు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం బాలబాలికలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల మత్తును తరిమేద్దాం

### - రూరల్ సిఐ ఎ.వి. బ్రహ్మం




**మంగళగిరి మేజర్ న్యూస్ :** మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపరచి సంకల్పంతో మత్తును తరిమేద్దామని మంగళగిరి రూరల్ సిఐ ఎ.వి. బ్రహ్మం అన్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని వీవర్సకాలనీ, ఎంటీఎంసీ హైస్కూల్లో బుధవారం 'సంకల్పం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు సంకల్పం పోస్టర్ను ఆవిష్కరించారు. సిఐ బ్రహ్మం మాట్లాడుతూ వ్యసనాలకు డబ్బులు ఖర్చు చేస్తూ మద్యం, మత్తు కలిగించే వాటి పట్ల యువత ఆకర్షితులు అవుతూ పక్కదాని పడుతున్నారన్నారు. వీటిని నియంత్రించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. అక్రమంగా మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్నా. కలిగియున్నా, విక్రయిస్తున్నా వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువతపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. సమాజానికి హాని కలిగించే మాదక ద్రవ్యాల నియంత్రణకై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, స్థానిక టిడిపి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.45 లక్షల విలువైన ఎల్వోసీ అందజేత




**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాడేపల్లి పట్టణంలోని 13వ వార్డు నులకపేటకు చెందిన అడ్డగట్ల చౌరయ్య అనారోగ్యంతో విజయవాడ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చౌరయ్య ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక టీడీపీ నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 2 లక్షల 45 వేల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ)ని మంజూరు చేయించారు. ఆ మంజూరు పత్రాన్ని టీడీపీ నాయకులు బుధవారం ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్, గోలి శౌరి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి




**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ వైద్యులు సింధూ కిలారు ఫణి రాజ్ కుమార్, ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ కె. రామచంద్రమూర్తి తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి నగర పరిధిలోని ఆక్టోపస్ క్యాంపస్ లో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆక్టోపస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఆక్టోపస్ ఆపరేషన్ డీజిపిలు సిహెచ్ శ్రీకాంత్, యస్. సెంథిల్ కుమార్ ఉత్తర్వుల మేరకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మారిన జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్ల వలన పురుషులు, మహిళలు అనే లింగ బేధం లేకుండా క్యాన్సర్ వ్యాధికి గురి అవుతున్నారన్నారు. కణాల పెరుగుదలలో నియంత్రణ లేకుండా పెరిగి కణుతులను ఏర్పరచి ప్రమాదకరమైన క్యాన్సర్ గా మారుతుందని తెలిపారు. శరీరంలోని ఏ అవయవానికైనా క్యాన్సర్ రావచ్చునని చర్మం, శ్వాస, జీర్ణ, జనన వ్యవస్థల్లోని ఉప కళాకణాలు, దేహంలోని వివిధ గ్రంథుల్లో క్యాన్సర్ రావచ్చున్నారు. క్యాన్సర్ నివారణ కేవలం స్క్రీనింగ్ కే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే నయం చేయవచ్చని తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి నేడు అత్యాధునిక వైద్య పద్ధతులు, సర్జరీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యాధుల బారిన పడకుండా ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆక్టోపస్ డిఎస్పీలు, ఆర్ఎస్ఐలు, కమాండోలు, మినిస్ట్రీయస్ స్టాస్, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది తర్వాత విద్యార్థి చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** తల్లి తల్లిదండ్రులు తమ పిల్లలకు పది వ తరగతి తర్వాత చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వివేక ఫాస్టర్ హై స్కూల్ డైరెక్టర్ యూ.సుకుమార్ బాబు అన్నారు. బుధవారం స్థానిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్ ఉద్దేశించి మాట్లాడారు.పదివ తరగతి తర్వాత ఇంటర్ లేదా టెక్నికల్ విద్య గురించి, ఏ కళాశాలలో చేర్చాలి అనే విషయం పై ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. 10 పరీక్షలు పూర్తకముందే పలు కార్పొరేట్ కళాశాలలు పిల్లల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి తమ కళాశాలలో మీ పిల్లలను చేర్పించండి. వారి భవిష్యత్తుకు భరోసా మాది. మా కళాశాల నెంబర్ వన్ అని చెబుతున్నారన్నారు. ఈ విషయమై తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా వహించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మనకు అందుబాటులో ఉంటూ, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. పొన్నూరు పట్టణంలో పరిసర గ్రామాల విద్యార్థులను దశాబ్దాల కాలం నుంచి ఇంటర్మీడియట్ విద్యలో అగ్రగామిగా వెలుగొందుతూ ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్న ఏకైక కళాశాల డివిసి వివేకా కాలేజ్ అని చెప్పటంలో ఎటువంటి సందేహం పడాల్సిన అవసరం లేదన్నారు. సామాన్య మధ్య తరగతి విద్యార్థులకు, క్రమశిక్షణ, చదువు తోపాటు నైతిక విలువలను బోధించే తమ సంస్థలో విద్యార్థి భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేకుండా విద్య అందించటం వివేకా ప్రత్యేకతగా ఈ ప్రాంతంలో గుర్తింపు సాధించింది అన్నారు. కావున సాంప్రదాయ విద్యను అందిస్తూ ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా చదువు చెబుతున్న తమ కళాశాలలో విద్యార్థులను కొనసాగేలా చేయడం వలన తల్లిదండ్రులకు ధైర్యం అందించే విధంగా తాము ఎప్పుడు విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రబి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి పాల్గొని ప్రస్తుత రబీ సీజన్లో వేసినటువంటి పంటలలో సాగు మెళకువలు, మొక్కజొన్న, శెనగ, వరిగ పంటలలో ఆశించిన చీడ పీడగురించి తీసుకోవాల్సినటువంటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రస్తుత రబీ సిజన్లో వేసినటువంటి పంటలను ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని, ఇ- బుకింగ్ యొక్క ఉపయోగాలు తెలియజేసినారు అలాగే, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను రైతుల యొక్క మొబైల్ నందు డౌన్లోడ్ చేయించి వ్యవసాయ శాఖ ద్వారా అందించే సాంకేతిక సమాచారాన్ని పంటల సాగు మెలకువలను అందించి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించి మొక్కజొన్నలో ఆశించినటువంటి కత్తెర పురుగు నివారణ చర్యలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.